ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-08-2025,శనివారం

.ఆర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

.బాధ్యులైన సెక్రటరీలను సస్పెండ్ చేశాలని తెలిపారు

. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష

.కొన్నిచోట్ల ఆనర్హులకు ఇళ్లు దక్కుతున్నాయి

1,950 ఇందిరమ్మ ఇళ్లు రద్దు

హైదరాబాద్,ఆగస్టు1: తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారికి ప్రభుత్వం భారీ షాకి చ్చింది.1,950 మంది ఇళ్లను రద్దు చేసింది. వీరంతా బెస్మెంట్ వరకు నిర్మాణం పూర్తిచేసి,తొలివిడత ఆర్థిక సాయం రూ.లక్ష కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో ప్రభుత్వం వీరి ఇళ్లను రద్దు చేసింది.వీరి స్థానంలో కొత్త వారికి ఇళ్లను కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వం పేదవారి సొంతింట కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లపథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే.తొలి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించగా ప్రస్తుతం అవన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి.ఆగస్టు 15 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఒకేసారి పెద్ద సంఖ్యలో గృహ ప్రవేశం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఆర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం ఎంత పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నా.కొన్నిచోట్ల ఆనర్హులకు ఇళ్లు దక్కుతున్నాయి.గ్రామాల్లో పంచాయతీ కార్య దర్శులు చేస్తున్న తప్పులతో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నట్లు అధికారులు గుర్తించారు.1,950 మంది అనర్హులు హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో 1,950 మందిజనర్హులు ఇందిరమ్మ ఇళ్లు పొందినట్లు వెల్లడైంది.బెస్మెంట్ పూర్తయిన తరువాత.మొదటి విడతలో భాగంగా రూ.లక్ష చెల్లించే సమయంలో ఈ 1.950 మంది అనర్హులను గుర్తించారు.దీనిపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ వెంటనే వీరికి మంజూరు చేసిన ఇండ్లను రద్దు చేసి.వీరికి బదులు కొత్త లబ్దిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.ఇందుకు బాధ్యులైన సెక్రటరీలను సస్పెండ్ చేశాలని తెలిపారు. ఈ పథకానికి సంబందించి మొదడి విడతలో సొంత జాగా ఉండి ఇల్లు లేని వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని ఏండీ గౌతమ్ తెలిపారు.అయితే తాజాగా చేపట్టిన తనిఖీల్లో అనర్హులుగా గుర్తించిన ఈ 1950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి.బెస్మెంట్ వరకు నిర్మించి వదిలేసిన వారని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు వీరి ఫొటోలను యాప్లో అప్లోడ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి దశల వారీగా పలువురు అధికారులు.అపై కలెక్టర్ ఆమోదం తెలిపిన తర్వాతే లబ్దిదారులకు బిల్లులు చెల్లిస్తున్నా మన్నారు.ఐనప్పటికీ కొన్ని చోట్ల జరిగి.అనర్హులు కూడా తప్పులు. పొందారన్నారు.రానున్న రోజుల్లో ఇలాంటి తప్పులు జరగకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామని గౌతమ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన నియమ నిబంధనల గురించి ఒక సర్క్యులర్ జారీ చేశారు.ఇందిరమ్మ మొబైల్ యాప్లో ఫొటో క్యాప్చర్ సమయంలో సెక్రటరీలు తప్పులు చేస్తున్నారని దీనిలో పేర్కొన్నారు.ఇందరిమ్మ ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో జరగాలని.కచ్చితంగా రెండు రూమ్లు, కిచెన్, బాత్రూం నిర్మించాలని సూచించారు. పునాదికి ముందు వైపు, పక్కల వెంట, పై నుంచి ఫొటో తీసి అప్లోడ్ చేయాలని తెలిపారు. ఇంటి నిర్మాణం. పూర్తయ్యే వరకు దశల వారీగా హౌసింగ్ ఏఈలు తనిఖీ చేయాలని ఆదేశించారు.

అన్నదాతా సుఖీభవ పథకానికి నిధులు జమ

.46.85 లక్షల మంది రైతులకు లబ్ధి

.అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం: సీఎం

.పతి రైతు కళ్లలో ఆనందమే లక్ష్యం

.నిధులు జమతొలి విడతగా రూ.7 వేలు ఇస్తున్నాం.

విజయవాడ,ఆగస్టు 1: పీఎం కిసాన్ అన్నదాతా సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2వ తేదీన అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది.ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ స్కీం ను ప్రారంభిస్తారు.రాష్ట్రం లోని 46లక్షల 85వేల 838 మంది రైతులు ఈ స్కీమ్వారా లబ్ధి పొందనున్నారు.మొదటి విడతలో రాష్ట్రవాటాగా ఒక్కో రైతుకు రూ.5,000చొప్పున మొత్తం 2,342.92కోట్ల రూపాయలు రైతులఖాతాల్లో ప్రభుత్వం నేరుగా జమచేయనుంది.అర్హులైన రైతులం దరికీ అన్నదాతా సుఖీభవ అందాలని సీఎం చంద్రబాబు సూచించారు.దీంతో ఆగస్టు 2వ తేదీన గ్రామ సచివాలయం నుంచి పంచా య తీలు, మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాలస్థాయిలో కార్యక్రమం పండుగ వాతావరణం ఉండనుంది. అన్నదాతా సుఖీభవ అందుకునే రైతులు సెల్ఫోన్లకు ఒకరోజు ముందే మన మిత్రద్వారా సందేశాలు వస్తాయి.ఇప్పటికే రైతుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు.కుటుంబంలో ఒకరికి మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది.వెబ్లండ్లో రైతు ఆధార్ నంబర్ తప్పుగా ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలి.జాబితాలో రైతుపేరు లేకపోయినట్లయితే వ్యవ సాయ కేంద్రాల్లో సహాయకులను సంప్రదిం చాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని 46 లక్షల 85వేల 838 మంది రైతులు పీఎంకిసాన్ అన్నదాతా సుఖీభవ పథకాన్ని ద్వారా లబ్ధిపొందనున్నారు.ఒక్కో రైతు అకౌంట్లో రూ.7,000జమ,దీనికితోడుగా కేంద్ర ప్రభుత్వం పీఎంకిసాన్ పథకంకింద మొదటి విడతగా రూ.2,000 చొప్పున 831.51 కోట్ల రూపాయలను రైతులకు సాయంగా అందించనుంది.అంటే ఆగస్టు 2వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతు అకౌంట్లో రూ.7,000 జమ చేస్తాయి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం అందించే సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 అందిస్తామని కూటమి ఎన్నికల వేళ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.పీఎం కిసాన్ పథకంలో ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ కింద మరో రూ.14,000 కలిపి అందజేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం మొదటి రెండు విడతల్లో రూ.5,000 చొప్పున, మూడో విడతలో రూ.4,000 ఇవ్వనుంది. అన్నదాతా సుఖీభవకు సంబంధించి 59,750 వినతులు నమోదు కాగా 58,464 అప్లికేషన్ లను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాల నివృత్తికి ప్రభుత్వం 155251 టోల్ ఫ్రీ నంబర్ను అందుబాటులో తీసుకొచ్చింది.

స్ట్రాంగ్ రూమ్లు సిద్ధం చేయండి

హైదరాబాద్,ఆగస్టు1: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం రంగం సిద్ధంచేస్తోంది.ఒక వైపుబీసీలకు 42రిజర్వేషన్ల కోసం ప్రభుత్వంన్యాయ పోరాటం చేస్తుండగా, మరోవైపు ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఎస్.ఈ.సీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది.దీనిలో భాగంగా,ఇటీవల అన్ని జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది.బ్యాలెట్ బాక్సుల భద్రతకు స్ట్రాంగ్ రూమ్ల సన్నద్ధత రాష్ట్ర ఎన్నికల సంఘం తాజా ఆదేశాలలో భాగంగా,స్థానిక సంస్థల ఎన్నికలలో ఉపయోగించే బ్యాలెట్ పెట్టెలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్లను తక్షణమే సన్నద్ధం చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఎన్నికల పారదర్శకత, విశ్వసనీయతకు స్ట్రాంగ్ రూమ్ల భద్రత అత్యంత కీలకం కాబట్టి, ఈ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించింది.పోలింగ్ సామగ్రి,సిబ్బంది వివరాల సేకరణ బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది వివరాలు,ఇతర ఎన్నికల సామగ్రికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని నిర్ణీత నమూనాలో తమకు పంపించాలని ఎస్.ఈ.సీ ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులను ఆదేశించింది.ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవడం,ప్రణాళికబద్ధంగా ముందుకు సాగడం ఈ సమాచార సేకరణ ఉద్దేశ్యం. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై తీర్పు కోసం ఎదురు చూస్తున్నప్పటికీ, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కసరత్తును ఎస్.ఈ.సీ వేగవంతం చేస్తోంది.

డిసెంబర్ లో రెండవ వసారి భారత్ లో పర్యటించనున్న మెస్సీ

హైదరాబాద్,ఆగస్టు1:అర్జెంటీనా ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్‌మెస్సీ మరోసారి భారతభూభాగం పై అడుగుపెట్టబోతున్నాడు.ఫుట్‌బాల్ ప్రపంచంలో అగ్రశ్రేణి ఆటగాడిగా గుర్తింపు పొందిన మెస్సీ,ఈసారి భారత్ పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు.డిసెంబర్ 13 నుండి 15వరకు ముంబై,ఢిల్లీ,కోల్‌కతా నగరాల్లో పర్యటించనున్నట్లు జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి.గత 14 ఏళ్లలో మెస్సీ భారత్‌లో అడుగుపెట్టడం ఇది రెండోసారి కావడం విశేషం.చివరిసారి 2011లో ఆయన కోల్‌కతాలో జరిగిన ఓ ప్రత్యేకకార్యక్రమంలో పాల్గొన్నారు.అర్జెంటీనా జట్టు వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత మెస్సీని ప్రత్యక్షంగా చూడాలనే కోరికతో అభిమానులు ఈసారివిపరీతంగా ఎదురుచూస్తున్నారు.ముంబై క్రికెట్ అసోసియేషన్ వర్గాలు ఈ పర్యటనను ధృవీకరించాయి. కోట్లాది అభిమానులనుడి సెంబర్ 14న మెస్సీ ముంబై వాంఖడే స్టేడియంలో అడుగుపెట్టనున్నారు.ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్,విరాట్ కోహ్లీ తో కలిసి ఓ ప్రత్యేక క్రికెట్ మ్యాచ్ ఆడబోతున్నట్లు సమాచారం. ఫుట్‌బాల్ మైదానంలో ప్రత్యర్థుల నుమాయ చేసే తన ఆటతీరుతో ప్రపంచ వ్యాపంగా కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న మెస్సీ,ఈసారి క్రికెట్ బ్యాట్ పట్టితన అభిమానులను అలరించనున్నారు.ఆ రోజు గ్రౌండ్‌ను బ్లాక్ చేయాలని ఎంసీఏను ఓ ఏజెన్సీ కోరింది.ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆవిన్నపాన్ని ఆవేదించారు. భారత దిగ్గజ >>2

భారత్ ఫారెక్స్ నిల్వలు 698.192 బిలియన్ డాలర్లకు పెరిగాయి - ఆర్బీఐ గణాంకాలు



ముంబై,ఆగస్టు1: భారతదేశ విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్స్) జులై 25,2025తో ముగిసిన వారంలో 2.703 బిలియన్ డాలర్లు పెరిగి 698.192 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ఇండియా (ఆర్బీఐ) ఆగస్టు 1,2025న విడుదల చేసిన వారపు గణాంకాల్లో తెలిపింది.గత వారంలో నిల్వలు 1.183బిలియన్ డాలర్లు తగ్గి 695.489 బిలియన్ డాలర్లకు పడిపోయినప్పటికీ,ఈ వారంలో గణనీయమైన పెరుగుదల నమోదైంది.ఫారెక్స్ నిల్వల భాగాల వివరాలు విదేశీ మారక ద్రవ్య ఆస్తులు ఫారెక్స్ నిల్వల్లో అతిపెద్ద భాగమైన విదేశీ మారక ద్రవ్య ఆస్తులు 1.316 బిలియన్ డాలర్లు పెరిగి 588.926 బిలియన్ డాలర్లకు చేరాయి.ఈ ఆస్తులు డాలర్‌లో వ్యక్తీకరించబడతాయి,ఇందులో యూరో,పౌండ్,యెన్ వంటి ఇతర కరెన్సీలవిలువలో మార్పుల ప్రభావం కూడాఉంటుంది.బంగారం నిల్వలు బంగారం నిల్వలు1.206 బిలియన్ డాలర్లు పెరిగి 85.704 బిలియన్ డాలర్లకు చేరాయి, ఇది ఆర్థిక అనిశ్చితుల సమయంలో స్థిరత్వాన్నిఅందిస్తుంది.స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) లో ఎస్డీఆర్‌లు 126 మిలియన్ ఉలర్లు పెరిగి 18.809 బిలియన్ డాలర్లకు చేరాయి. ఐఎంఎఫ్‌లో రిజర్వు స్థానం: భారతదేశం ఐఎంఎఫ్‌లో రిజర్వు స్థానం 55 మిలియన్ డాలర్లు పెరిగి 4.753 బిలియన్ డాలర్లకు చేరింది.ఆర్థిక ప్రాముఖ్యత ఈ పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థ యొక్క బలమైన బాహ్య రంగాన్ని సూచిస్తుందని,రూపాయి స్థిరీకరణకు ఆర్బీఐ చేస్తున్న జోక్యాలకు ఇది బలమైన బఫర్‌గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.ఆర్బీఐ రూపాయి విలువలో తీవ్ర హెచ్చుతగ్గులను నియంత్రించడానికి విదేశీ మారక రంగంలో జోక్యం చేసుకుంటుంది,ఇది నిర్దిష్ట రూపాయి విలువను లక్ష్యంగా చేసుకోకుండా స్థిరమైన మార్కెట్ పరిస్థితులను నిర్వహించడానికి ఉద్దేశించబడింది.ఈ నిల్వలు 11 నెలల దిగుమతులను కవర్ చేయగలవని, దేశ బాహ్య రుణంలో 96 వరకు సమర్థించగలవని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. అంతేకాకుండా,గత నెలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల లో గణనీయమైన పెరుగుదల (ఏప్రిల్ 2025లో 8.8 బిలియన్ డాలర్లు) ఈ ఆర్థిక స్థిరత్వానికి దోహదపడిందని ఆర్బీఐ బులెటిన్ వెల్లడించింది. సామాజిక మాధ్యమాల స్పందన శ్రీ ప్లాట్‌ఫారమ్‌లో ఈ వార్త సానుకూల చర్చలను రేకెత్తించింది.ఒక వినియోగదారు ఇలా పోస్ట్ చేశాడు:భారత్ ఫారెక్స్ నిల్వలు 698.19 బిలియన్ డాలర్లక చేరడం ఆర్థికబలాన్ని సూచిస్తుంది!అని,మరొకరు ఆర్బీఐ యొక్క వ్యూహాత్మక నిర్వహణ రూపాయి స్థిరత్వానికి కీలకం అని పేర్కొన్నారు.

గిరిప్రదక్షిణ రోడ్డు కు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన

శ్రీకాళహస్తి,ఆగస్టు 1:శ్రీకాళహస్తీశ్వరాలయ నిధులతో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నామని శ్రీకాళహస్తి ఆలయాన్ని తిరుమల తరహాలో తీర్చి దిద్దుటకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రెండు కీలకమైన రోడ్ల నిర్మానానికి భూమి పూజలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధియే అజెండాగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని గతంలో ఐదేళ్ళు పరిపాలించిన నాయకుడు రూ.20కోట్లు చేయని పనులకు రూ.49కోట్లతో దిగమింగటానికి ప్రణాళికలు రచించుకున్నారని అయితే ముక్కంటీశుడు ఆయనను ఓడించి తన నిధులను కాపాడుకున్నారని సుధీర్‌రెడ్డి విమర్శించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ నిధులతో రెండు రోడ్ల నిర్మానానికి శుక్రవారం భూమి పూజా కార్యక్రమాలను ఆలయ ఇఓ డి. బాపిరెడ్డి ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా జాతీయ రహాదారి నుంచి స్వర్ణముఖీ తీరాన సుమారు 2.45 కిలో మీటర్లు రోడ్డును శివంటు శివం రోడ్డుగా నిర్మించనున్నట్లు వివరించారు.ఈ రోడ్డు పనులకు రూ.19 టెండర్ అంచనాలతో చేపట్టటకు శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి శంకు స్థాపన చేసారు. అలాగే గతంలో గిరిప్రదక్షిణ రోడ్డులో 11 కిలో మీటర్లు సిమెంటు రడ్డును నిర్మించారు. ఈ రోడ్డు మొత్తం 20కిలో మీటర్లు కాగా ఏడు కిలో మీటర్ల సిమెంటు రోడ్డు పనులకు శుక్రవారం శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి భూమి పూజలు జరిపారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలో ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దామన్నారు.

వరదల్లో కొట్టుకుపోయిన రూ.12కోట్ల బంగారం

షాంగ్జీపావిన్స్,ఆగస్టు1:బంగారాన్ని ఎవరైనా భద్రంగా దాచుకుంటారు.బీరువాల్లో,లాకర్లల్లో పెట్టివాటిని ఎంతోభద్రత కల్పిస్తాం.ఇక వంటిపై వాటిని ధరించినా,కళ్లన్నీవాటిపై ఉంచి జాగ్రగా చూస్తుంటాం.ఎందుకంటే బంగారంధరలకు రోజురోజుకు రెక్కలొస్తున్నాయి. లక్షల్లో ధరలు పలుకుతున్నాయి.అలాంటిది కోట్లాది విలువచేస్తే వరదల్లో కొట్టుకునిపోతే ఎలా ఉంటుంది?సరిగ్గా చైనాలో ఇదే జరిగింది.గతకొన్ని రోజుల నుంచి చైనా లో భారీగా వర్షాలుకురుస్తున్నాయి. దీంతో ఆయా పాంతాల్లో వరదలు పోటెత్తాయి.>>2

తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

హైదరాబాద్,ఆగస్టు1: అండమాన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఈ అల్పపీడనం ప్రస్తుతం తూర్పు మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతూ,వాయుగుండంగా మారే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.మరో రెండు రోజులు ఇదే స్థితిలో కొనసాగుతుందని, ఆ తర్వాత దాని కదలిక దిశను బట్టి వాయుగుండంగా మారవచ్చని అంచనా వేశారు.ఇదే సమయంలో అరేబియా సముద్రంలో మరో అల్పపీడనం కూడా రూపుదిద్దుకుంటుందని,అది కూడా క్రమంగా బలపడే సూచనలు ఉన్నాయని చెప్పారు. రెండు ప్రాంతాల్లోనూ వాతావరణ పరిస్థితులు మారుతూ ఉండటంతో, తీరప్రాంత రాష్ట్రాలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.భారీ వర్షాలు బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి ప్రభావం కారణంగా వచ్చే వారం రోజులు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా. ముఖ్యంగా ఆగస్టు 5 నుంచి 7 తేదీల మధ్య భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. ఈ సమయంలో గాలి వేగం గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని తెలిపారు.నేడు రోజంతా ఆకాశం మేఘావృతమై ఉంటుందన్నారు. సాయంత్రం 4 గంటల తర్వాత మధ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో జల్లులు పడతాయన్నారు.రాత్రి 9 గంటల వరకు అక్కడక్కడ జల్లులు కొనసాగే అవకాశం ఉందని అన్నారు.తేలికపాటి వర్షాలు హైదరాబాద్‌లో పొడి వాతావరణం ఉంటుందని.. ఉదయం, మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం తర్వాత వర్షం కురిసే ఛాన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు. నేడు కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, యాదాద్రి, మహబూబ్‌నగర్, ఆసిఫాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సముద్రాలు, నదులు, చెరువుల నుండి నీరు ఆవిరై మేఘాలుగా మారి, చల్లటి గాలులతో సాంద్రీకరించబడిన తర్వాత నీటి బిందువుల రూపంలో కురుస్తుంది. తేలికపాటి వర్షం, మోస్తరు వర్షం, భారీ వర్షం, వడగండ్ల వర్షం, నిరంతర వర్షం వంటి రకాలుగా ఉంటుంది.

డిసెంబర్ లో రెండవ వసారి భారత్ లో పర్యటించనున్న మెస్సీ

>> ఆటగాళ్లతో మెస్సీ ఆడేలా నిర్వాహకులు ప్రణాళికలను సిద్ధం చేశారు. షెడ్యూల్ ఫైనల్ అయిన తర్వాత ప్రకటన చేసే ఛాన్స్ ఉంది. అని ముంబై క్రికెట్ అసోసియేషన్ వర్గాలు మీడియాకు తెలిపాయి. మెస్సీ వర్క్‌షాప్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం ఏర్పాటుచేసే సన్మాన కార్యక్రమంలో లియోనెల్ మెస్సీ పాల్గొంటాడని తెలుస్తోంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొంటారని ప్రచారం జరుగుతోంది. కోల్‌కతాలోని చిన్నారుల కోసం మెస్సీ వర్క్‌షాప్ నిర్వహిస్తాడని కూడా తెలుస్తోంది. అర్జెంటీనా ఫుట్‌బాల్ టీమ్ అక్టోబర్ లేదా నవంబర్‌లో కేరళలో పర్యటిస్తుందని ఆ రాష్ట్ర మంత్రిఅబ్దుల్ రహిమాన్ జూన్‌లో తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడుతారని పేర్కొన్నారు. కానీ మెస్సీ డిసెంబర్‌లోనే భారత్‌కు వస్తాడని ప్రచారం జరుగుతుండటంతో కేరళకు వెళ్లడం కష్టమనే అభిప్రాయం కలుగుతోంది.

వరదల్లో కొట్టుకుపోయిన రూ.12కోట్ల బంగారం

>> షాంగ్జీ ప్రావిన్స్ లో వరదల ప్రభావం వల్ల ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోవడం కలకలం రేపింది. వాటి విలువ రూ.12 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. దీంతో వాటి కోసం వీధుల్లో ఉండే స్థానికులు వెతికేందుకు పోటీపడ్డారు. బంగారం కోసం గంటల తరబడి వాళ్లు వెతుకుతున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోసల్మీడియాలో వైరల్ అవుతోంది. సముద్రతీరంలోని ప్రాంతం జులై 25న షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీలో భారీ వరదల వల్ల ఈ ఘటన చోటుచేసుకుంది. సముద్రతీరానికి దగ్గర్లోనే ఈ ప్రాంతం ఉంది. లావో ఫెంగ్జియాంగ్ అనే జువెల్లరీ షాప్ నుంచి ఆభయణాలు కొట్టుకుపోయాయి. ఆ రోజున ఎప్పట్లాగే ఆభరణాల దుకాణాన్ని తెరిచి ఉంచారు. కానీ భారీ వర్షాల వల్ల ఆ ప్రాంత నీటమునిగింది. ఈ క్రమంలోనే వరద షాప్ లోకి వచ్చింది. వరద ఉధ్ధతి పెరగడం వల్ల సిబ్బంది కళ్లముందే ఆభరణాలు కొట్టుకుపోయాయి. అది చూసిన సిబ్బంది షాకైపోయారు. వరదల్లో కొట్టుకుపోయిన ఆభరణాల్లో బంగారు హారాలు, ఉంగరాలు, చెవి దుద్దులు, గాజులతో పాటు వెండి ఆభరణాలు కూడా ఉన్నాయి. ఈ విషయాన్ని దుకాణ యజమాని మీడియాకు చెబుతూ ఆవేదన చెందారు. అంతేకాదు సేఫ్ సెఫ్ బాక్సులో రీసైకిల్ చేసిన బంగారం, అలాగే భారీగా నగదు ఉన్నాయని. అది కూడా వరదల్లో కొట్టుకుపోయిందని వాపోయారు. మొత్తంగా తన షాపులో నుంచి 20కిలోల బంగారం, నగదు కొట్టుకుపోయినట్లు చెప్పారు. దీని విలువ 10మిలియన్ల యువాన్లు మన కరెన్సీలో రూ.12 కోట్లుపైగానే ఉన్నట్లు పేర్కొన్నారు.

ఫెర్టిలిటీ సెంటర్లపై టీజీ సర్కార్ కఠిన చర్యలు

హైదరాబాద్, ఆగస్టు2: సికింద్రాబాద్‌లోని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో సరోగసీ పేరుతో మానవ అక్రమ రవాణా జరుగుతున్నట్లు వెలుగులోకి వచ్చిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రం లోని అన్ని ఫెర్టిలిటీ సెంటర్లపై విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ చర్య ద్వారా ఫెర్టిలిటీ సెంటర్ల కార్యకలాపాల్లో పారద ర్శకతను తీసుకురావడమే కాకుండా, నిబంధనల ఉల్లంఘన లను అరికట్టాలని ప్రభుత్వ ఉద్దేశం. తనిఖీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ సం గీత సత్యనారాయణ నేతృత్వంలో 35 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అధికారుల సమా చారం ప్రకారం ఈ బృందాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫెర్టిలిటీ సెంటర్లలో సోదాలుచేసి, లైసెన్సు ల ప్రామాణికత, రికార్డుల నిర్వహణ, వైద్య విధా నాల అనుసరణ, సరోగసీ చట్టాల అమలు వంటి అంశాలను ఖచ్చితంగా పరిశీలించనున్నాయి. ఈ తనిఖీల ఫలితాల ఆధారంగా తగినచర్యలు తీసు కోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అధికారుల సమాచారంప్రకారం, తెలంగాణరాష్ట్రంలో మొత్తం 381 ఐవీఎఫ్ సెంటర్లుఉన్నాయి. వీటిలో అత్యధి కంగా 157సెంటర్లు హైదరాబాద్ పరిధిలోనే కా ర్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. మిగిలినసెంటర్లు ఇతర జిల్లాల్లో వ్యాపించి ఉన్నాయి. మొదటి దశలో జీహెచ్ఎంసీ పరిధిలోని సెంటర్లలో మూ డు రోజుల పాటు తనిఖీలు నిర్వహించనున్నారు. ఆతర్వాత ఉమ్మడిజిల్లాల వారీగా మిగిలిన సెం టర్లను పరిశీలించనున్నారు. సమాధానం చెప్పడా నికి ఈ తనిఖీల కోసం 29 అంశాలతో కూడిన ప్రత్యేక చెక్‌లిస్ట్‌ను రూపొందించారు. ఫర్టిలిటీ సెంటర్ల లైసెన్సులు, రికార్డులు, వైద్య విధానాలు,

సరోగసీ నిబంధనల అమలు వంటి అంశాలను ఈబృందాలు క్షుణ్ణంగా పరిశీలించనున్నాయి. తని ఖీల అనంతరం మూడు రోజుల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని కమిషనర్ సంగీత సత్యనారాయణ అధికారులనుఆదేశించారు. సృష్టి ఫర్టిలిటీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నమ్రతను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. పోలీసులు నమ్రతను సుమారు 34 గంటల పాటు డీసీపీ పర్యవేక్షణలో విచారించారు. మొదట సమాధానం చెప్పడానికి మొండికేసినఆమె, ఆతర్వాత తన కేం తెలియదు, అంతా సక్రమంగానే ఉంది అంటూ పొడిపొడిగా సమాధానాలు ఇచ్చారు. నిబంధనల ప్రకారమే హైదరాబాద్‌లోని రోగులకు సంబంధించిన రికార్డులు మాయంచేయడం పైపోలీసులు ప్రశ్నిం చగా, ఆచితూచి స్పందించినట్లు తెలిసింది. తన పేరు మీద క్లినిక్ నిర్వహించడంలేదని, వైద్యవృ తిలో నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నానని నమ్రత వాదించారు. మొదటి రోజు విచారణ అనంతరం నమ్రతకు వైద్య పరీక్షలు నిర్వహించి, మహిళా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను నేడు మరోసారి విచారించనున్నారు. ఈఘటనల నేపథ్యంలో, ఇలాంటి అక్రమాలకు పాల్పడే ఇతర సెంటర్లపైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది.

బుమ్రా పై తన అభిమానాన్ని భావోద్వేగంతో వ్యక్తపరచిన :సిరాజ్

ఓవల్, ఆగస్టు2: ఓవల్, మైదానంలో భారత్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదవ, చివరి టెస్ట్ మ్యాచ్‌లో జస్ప్రీత్‌బుమ్రా గైర్హాజరైతే, అది భారత అభిమానులకు మాత్రమే కాకుండా టీమిండియా బౌలింగ్ యూనిట్‌కి కూడా పెద్దలోటుగా మారిం ది. బీసీసీఐ వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి స్క్వాడ్ నుంచి రిలీజ్ చేయగా, సహచర పేసర్ మహ్మద్ సిరాజ్ తన మనసులో ఉన్న భావోద్వేగాలను మీడియాతో పంచుకున్నారు. మ్యాచ్ రెండోరోజున బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన సిరాజ్, బుమ్రాలేక పో వడం వల్ల అన్న ఎప్పుడూ మాతో ఉంటారు. మైదానంలో ఆయన నుంచి వచ్చే మోటివేషన్ చాలా ముఖ్యమైనది. నేను ఒక బంతి తప్పుగా వేసినా వెంటనే వచ్చి సలహా ఇస్తారు. ఇప్పుడు ఆ గైడెన్స్ మిస్ అవుతున్నాను. అయినా కూడా, ఆ యన ఇచ్చిన సూచనలు మైదానంలో గుర్తుచేసు కుంటూ బౌలింగ్ చేశాను, అనిసిరాజ్ చెప్పాడు. క ట్టడి చేయడంలో జస్ప్రీత్ బుమ్రా ఓవల్ టెస్ట్ రెండో రోజు ముగిసే సమయానికి భారత్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 2వికెట్ల నష్టానికి 75పరుగు లు చేయగా. ఇంగ్లండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 247పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్ 52పరుగుల ఆధిక్యంలోఉంది. ఈమ్యాచ్‌లో టీ మిండియా స్టార్‌బౌలర్ మహ్మద్‌సిరాజ్ అద్భుత మైన బౌలింగ్‌చేసి, మొదటి ఇన్నింగ్స్‌లో మొత్తం 4 వికెట్లు పడగొట్టి, ఇంగ్లాండ్ బ్యాటర్లను కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. సిరాజ్ ఈ అద్భుతమైన ప్రదర్శనతో భారత్ ఇంగ్లాండ్‌ను 247పరుగులకు పరిమితం చేయగలిగింది. బీసీసీ ఐ విడుదల చేసిన ఒక వీడియోలో మహమ్మద్ సిరాజ్, బుమ్రాతో తనచివరి సంభాషణను గురు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యాడు. జస్సీ భాయ్‌కు నేను ఇలా చెప్పాను, మీరు ఎందుకు వెళ్తున్నారు? నేను5వికెట్లు తీస్తేఎవరిని కౌగిలించు కోవాలి? అనిసిరాజ్ గుర్తుచేసుకున్నాడు. అవస రాన్ని నొక్కి చెబుతోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండాని వారించడానికి రైల్వే లు తీసుకునే చర్యలు కీలకమని భావిస్తున్నారు. ఐపీఎల్ కూడా కలిసే ఆడాందానికి బుమ్రా, నేను ఇక్కడే ఉన్నాను, నువ్వు 5వికెట్లు తీసుకో అనిఅ న్నాడని తెలిసింది. మామధ్య జరిగిన సంభాషణ అంతే అని మహ్మద్ సిరాజ్ పంచుకున్నాడు. ఈ మాటలు వారిద్దరి మధ్య ఉన్న బంధాన్ని, మైదా నంలో వారి ఆప్యాయతను స్పష్టం చేస్తున్నాయి. మహమ్మద్ సిరాజ్‌తో పాటు ఈ ఇన్నింగ్స్‌లో యువ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా 4 కీలక వికెట్లు పడగొట్టి తన సత్తా చాటాడు. దీప్‌తో కూడా అంతే మా పేస్ బౌలింగ్ గ్రూప్ నిజంగా చాలా పదునుగా కనిపిస్తోంది. ఇది జట్టుకు గొప్ప సంకేతం" అని చెప్పాడు.

జైస్వాల్ అద్భుత పోరాటం :భారత్‌కు 52 పరుగుల ఆధిక్యం

ఓవల్, ఆగస్టు2: ఇంగ్లండ్‌తో జరుగుతున్న నిర్ణయాత్మక టెస్టులో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన ప్రతిభను చూపించాడు. క్లిష్ట పరిస్థితుల్లో అజేయ అర్ధశతకం సాధించి జట్టును నిలబెట్టాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ బలమైన స్థితిలోకి చేరింది. వెలుతురు తగ్గిపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను ముందుగానే ఆపేశారు. ఆ సమయంలో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 2వికెట్లు కోల్పోయి 75పరుగులు చేసింది. లండన్‌లోని ది ఓవల్ మైదానంలో రెండో రోజు ఆట ముగిసే సరికి భారత్ 52 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసిన భారత్, రెండో ఇన్నింగ్స్‌ను ధైర్యంగా ఆరంభించింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్, జైస్వాల్ జాగ్రత్తగా మొదలు పెట్టారు. అయితే రాహుల్ 7 పరుగులకే అవుటయ్యాడు. జైస్వాల్ దూకుడు రాహుల్ అవుటైన తర్వాత జైస్వాల్ బాధ్యతను తీసుకున్నాడు. కేవలం 49 బంతుల్లోనే 7 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా 51 పరుగులు చేశాడు. మరో బ్యాటర్ సాయి సుదర్శన్ 11 పరుగులకే పెవిలియన్ చేరాడు. ఇంగ్లండ్ మరిన్ని వికెట్లు తీసి భారత్‌పై ఒత్తిడి పెంచాలని భావించినా, వెలుతురు సమస్య కారణంగా వారి ఆశలు ఫలించలేదు. మూడో రోజు కీలకం రెండో రోజు ఆట ముగిసే సరికి భారత్ 18 ఓవర్లలో 75/2 వద్ద నిలిచింది. ప్రస్తుతం భారత్ 52 పరుగుల ఆధిక్యంలో ఉంది. మూడో రోజు ఆటలో భారత్ ఆధిక్యాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. జైస్వాల్ మరియు మిగతా బ్యాటర్లు అదే జోరులో కొనసాగించి భారీ స్కోరు సాధించాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక ఇంగ్లండ్ తొందరగా వికెట్లు తీసి మ్యాచ్‌ను తిరిగి తన పక్షంలోకితిప్పుకోవాలని ప్రయత్నిస్తుంది. సంక్షిప్త స్కోర్లు భారత్ తొలి ఇన్నింగ్స్:224 ఆలౌట్ (కరుణ్ 57, సాయి 38, అట్కిన్సన్ 5/33, టంగ్ 3/57)ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 247 ఆలౌట్ (క్రాలీ 64, బ్రూక్ 53, ప్రసిద్ధ్ 4/62, సిరాజ్ 4/86)భారత్ రెండో ఇన్నింగ్స్: 75/2 (18 ఓవర్లు) - జైస్వాల్ 51 (టంగ్ 1/25) ఈ మ్యాచ్ మూడో రోజు మరింత రసవత్తరంగా మారనుంది. భారత్ భారీలక్ష్యాన్ని నిర్దేశించాలన్న సంకల్పంతో ఉంది. మరోవైపు ఇంగ్లండ్ గట్టి పోరాటం చేసి మ్యాచ్‌ను తన వైపు తిప్పుకోవాలని చూస్తుంది.

కాంగ్రెస్ ది డబుల్ ఇంజన్ సర్కార్ : కె. రామకృష్ణ

జగ్గయ్యపేట, ఆగస్టు2: రాష్ట్రంలోని డబుల్‌ఇంజన్ కూటమి సర్కార్‌కేంద్రంలోని అడుగులకు మడుగులొత్తుతూ ప్రజావ్యతిరేక పరిపాలన చేస్తున్నారని భారతీయ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం జరిగిన జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత వందలాది మంది పార్టీ కార్యకర్తలు, మహిళలతో ఎర్రజెండాలు చేతపట్టి పట్టణ ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతవహించారు. సభలో జాతీయ నాయకులు అక్కినేని వనజ, మాజీఎమ్మెల్సీ జెన్నివిల్సన్, ఏఐవై ఎఫ్‌జాతీయ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర, స్థానిక నేతలు అంబోజి శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు, పోతుపాక వెంకటేశ్వర్లు, నీలకంఠ శివప్రసాద్, మెట కల శ్రీనివాసులు, మాశెట్టి రమేష్ బాబు, భోగ్యం నాగులు, మహ్మద్ అసదుల్లా, కరీం సిపిఐ కార్మికసంఘాల నాయకులు, పార్టీసభ్యులు, సాను భూతిపరులు, అభి మానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సభలో రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. ప్రజలకుఏమాత్రం మేలు చేయలేని పార్టీ ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. కేంద్రం ప్రజల నడ్డివి రిచి అంబాని, ఆదానిలకు సంపదను దోచిపెడుతుందన్నారు. చిల్లర వర్తక వ్యాపా రాలు, చిన్న మధ్య తరహా కుటీర పరిశ్రమలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని నిందించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆదాని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అదే బాటలో నడుతుందని ఇది సిగ్గుచేటని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతాన్ని పారిశ్రామిక క్యారిడార్గా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కొందరు మాత్రం ఆదానీ కారిడార్ బాగుంటుందని ప్రకటిస్తే అభిప్రాయపడుతున్నారంటూ విమర్శించారు.

లిక్కర్ స్కాం ఓ డ్రామా: సజ్జల రామకృష్ణారెడ్డి

విజయవాడ, ఆగస్టు2: సీఎం చంద్రబాబు తన అవినీతిపై ప్రజల దృష్టిని మళ్ళించేందుకే లేని లిక్కర్ స్కాంను సృష్టించారని వైయస్ఆర్ సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. నేరాలు, దుర్మార్గాలు చేయడం అవి ఎదుట పక్షంపై వాటిని నెట్టడం చంద్రబాబుకు అలవాటైందన్నారు. ఆయన భజన సంస్థలు వైకాంగ్రెస్ పార్టీపై విష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వారికి తగిన మూల్యమే చెల్లిస్తారన్నారు. విజయవాడలోని ఏసీబీ కోర్ట్ బయట మీడియాతో మాట్లాడుతూ కట్టుకథలు, పిట్టకథలతో లిక్కర్ స్కాం దర్యాప్తును రోజుకో మలుపు తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడో దొరికన నోట్ల కట్టలకు, లిక్కర్ స్కాంలో అక్రమ కేసులు బనాయించిన వారికి అంటగట్టి కుట్రపూరితంగా బురదచల్లే కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 2014 19 మధ్య చేసిన అవినీతి నుంచి తప్పించుకునేందుకు, ప్రజల దృష్టిని మళ్ళించేందుకు లిక్కర్ స్కాంను సృష్టించారు. ఈ స్కాంతో దుబాయ్, హైదరాబాద్లకు సంబంధం ఉందని, ఎన్నికల్లో ఈ డబ్బును ఖర్చు చేశారని, బంగారం కొన్నారని ఇలా నోటికి ఏది వస్తే దానిని మాట్లాడుతున్నారు. మొదట్లో మొత్తం రూ.50 వేల కోట్లు అన్నారు, తరువాత దానిని తగ్గించుకుంటూ వచ్చి ఇప్పుడు రూ.3500 కోట్లు అంటున్నారు. కనీసం ఎక్కడ స్కాం జరిగిందో, ఎలా చేశారో కూడా సిట్ అధికారులకే ఒక స్పష్టత లేదు. వైయస్ఆర్సీపీ హయాంలో లిక్కర్ స్కాంలో ఎక్కడ పాలసీని ఉల్లంఘించారన్నారు.

బాలకృష్ణకు థాంక్స్ చెప్పిన శ్రీలీల

టాలీవుడ్, ఆగస్టు2: నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'భగవంత్ కేసరి'2023 సంవత్సరానికి గానూ ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఎంపికై గొప్ప గౌరవం పొందింది. ఈ ఘనతతో చిత్ర బృందం ఆనందంలో మునిగిపోయింది. ఈ విజయాన్ని ఆడపిల్లలందరికీ అంకితం'-శ్రీలీల భావోద్వేగం ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన యువ కథానాయిక శ్రీలీల, ఈ అరుదైన పురస్కారాన్ని సాధించిన సందర్భంగా స్పందించారు. తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, పెద్ద కలలు కని, గట్టిగా గర్జించే ప్రతి ఆడపిల్లకూ ఈ విజయం అంకితం"అంటూ భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ పురస్కారానికి కారణమైన జ్యూరీ సభ్యులకు మరియు తనతో కలిసి పనిచేసిన నందమూరి బాలకృష్ణకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకున్న నటన భగవంత్ కేసరిలో శ్రీలీల పాత్ర ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆమె భావోద్వేగపూరిత నటన చిత్రానికి ప్రధాన బలంగా నిలిచింది. ఈ సినిమాతో శ్రీలీల తన ప్రతిభను మళ్ళీ నిరూపించుకున్నారు. విమర్శకుల నుండి విశేషమైన ప్రశంసలు అందుకొని, తన కెరీర్‌లో మరింత బలమైన ముద్రవేశారు. ఈజాతీయ అవార్డు శ్రీలీలకు ఒకమైలురాయిగా నిలవనుంది. ఇప్పటికే టాలీవుడ్‌లో అగ్రతార స్థానం కోసం పోటీలో ఉన్న ఆమె, ఇప్పుడు బాలీవుడ్ అరంగేట్రం కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ అవార్డుతో ఆమె ఉత్సాహానికి రెక్కలు వచ్చాయని చెప్పడంలో సందేహమే లేదు. హనుమాన్ సినిమాకు ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్, ఉత్తమ యాక్షన్ డైరెక్షన్ విభాగాల్లో అవార్డులు దక్కాయి. పార్కింగ్ చిత్రానికి గానూ రచయిత రామ్‌కుమార్‌కు ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డు దక్కింది.

రూ.1 కే వీసా..బంపర్ ఆఫర్

హైదరాబాద్, ఆగస్టు 1: మీరు విదేశాలకు ట్రిప్ వేయాలనుకుంటున్నారా? వీసా కోసం వేలు, లక్షలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. రూ.1 చెల్లిస్తే చాలు మీకు వీసా వచ్చేస్తుంది. ఏంటీ షాక్ అవుతున్నారా? నిజమేనండి. అట్లీస్ అనే సంస్థ తాజాగా ఈ బంపర్ ఆఫర్ ప్రకటించింది. రూ.1కే వీసా ఇస్తామని ప్రకటించింది. భారత ప్రయాణికలకు ఆగస్టు 4, 5తేదీల్లో ఈఆఫర్ అందుబా టులో ఉండనుంది. ఇక వివరాల్లోకి వెళ్తే. వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫాం అయిన అట్లీస్ 2021లో ప్రారంభమయ్యింది. మోహక్ నహ్తా అనే వ్యక్తి అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో ఈ కంపెనీని స్థాపించారు. అయితే ఈ కంపెనీ తాజాగా రూ.1కే వీసా ఆఫర్‌ను తీసుకొచ్చింది. రూ.1 వీసా ఆఫర్‌ను ప్రకటించిన దేశాలు వన్‌వే అవుట్ పేరిటయూకే, వియత్నాం, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, హాంకాంగ్, ఖతర్, కెన్యా, తైవాన్, యూఏఈ, ఇండోనేసియా, జార్జియా, ఒ మన్, మొరాకో లాంటి దేశాలకు వెళ్లాలనుకునేవారికి రూ.1 వీసా ఆఫర్‌ను ప్రకటించింది. అలాగే అట్లీస్ సంస్థద్వారా వీసాబుక్ చేసుకుంటే ఫ్రాన్స్, స్పె యిన్, ఇటలీ, జర్మనీ, గ్రీస్‌లాంటి దేశాలకు ఎలాంటిసేవాలరుసుము, అపాయి ట్‌మెంట్ ఫీజు అనేవి ఉండవు. ఉదాహరణకు మీకు ఫ్రాన్స్‌కు వెళ్లాలిఅనుకు ంటే దీనికి అపాయింట్‌మెంట్ ఫీజు రూ.2,047 ఉంటుంది. సర్వీస్ ఫీజు రూ.2,905 ఉంటుంది. ఈ ఆఫర్ కింద మీరు కేవలం రూపాయి మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. అలాగే అమెరికాకు వెళ్లాలనుకుంటే సర్వీస్ ఫీజు రూ.19,940 వరకు ఉంటుందని. ఈ ఆఫర్ ఉన్నప్పుడు రూపాయి మాత్రమే చెల్లిస్తే చాలని అట్లీస్ ఫౌండర్ మోహక్ నహ్తా తెలిపారు. యూకేకు సైతం ఇదే వర్తిస్తుందని పేర్కొన్నారు. అప్లికేషన్ సమర్పించాల్సిన తేదీలు అట్లీస్ అధికారిక వెబ్‌సైట్‌లో వీసా కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ ప్రాసెసింగ్ కేంద్రం వద్ద కాన్సులేట్, బయోమెట్రిక్ ఫీజులు చెల్లించాలి. ఆగస్టు 4 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 5 రాత్రి 12 గంటల లోపు ఈ అప్లికేషన్ సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ కుటుంబ సభ్యులు కూడా ఉంటే వాళ్లకు సాధారణ ఛార్జీలు ఉంటాయి. ముందుగా మీరు ఏ దేశం వెళ్తున్నారో. ఆయా దేశానికి సంబంధించి ఎంబసీ విధించిన రూల్స్‌ను గమనించుకోవాలి. లేకపోతే మీ వీసా రిజెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. భారతదేశానికి వీసా రహితంగా ఉన్న 57 దేశాలు ఏవి?

భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లు ప్రస్తుతం 57 దేశాలకు వీసా రహితంగా ప్రయాణించవచ్చు. ఈ గమ్యస్థానాలలో థాయిలాండ్ మరియు మారిషస్ వంటి ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, అలాగే భూటాన్, నేపాల్ మరియు మలేషియా వంటి ఇతర విభిన్న ప్రదేశాలు ఉన్నాయి. భారతీయులకు వీసా రహితమా? భారతీయ పౌరులకు యునైటెడ్ స్టేట్స్‌లోకి ప్రవేశించడానికి చెల్లుబాటు అయ్యే వీసా అవసరం. భారతదేశం వీసా మినహాయింపు కార్యక్రమంలో భాగం కాదు. అద్భుత అవకాశాన్ని కొంతమంది దేశాలు లేదా ట్రావెల్ ఏజెన్సీలు అందిస్తున్నాయి. సాధారణంగా వీసా కోసం వేల రూపాయలు ఖర్చవుతుండగా, ఈ ప్రత్యేక ఆఫర్ ద్వారా తక్కువ ఖర్చుతో విదేశీ యాత్ర చేసే అవకాశాన్ని పొందొచ్చు. ఈ ఆఫర్ ముఖ్యంగా పర్యాటక వీసాలపై దృష్టి పెట్టినందున, విదేశీ దేశాల సందర్శన కోసం ప్లాన్ చేస్తున్నవారికి ఇది గోల్డెన్ ఛాన్స్. కొన్ని ఏజెన్సీలు తమ ప్రమోషన్‌లో భాగంగా ఇది అందిస్తున్నాయని సమాచారం. అయితే, ఈ ఆఫర్ పరిమిత గడువుకు మాత్రమే ఉండే అవకాశం ఉంది.

సార్ మేడమ్ మూవీ రివ్యూ

టాలీవుడ్, ఆగస్టు2: జీవితం అంటే సంతోషం, బాధ, ఆనందం, కష్టం అన్నీ కలగలిపి ఉండే అందమైన ప్రయాణం. ఎప్పుడూ నవ్వుతూ, సంతోషంగా గడపడం మాత్రమే జీవితం కాదు. బాధల్ని ఎదుర్కొన్నప్పుడు మాత్రమే సుఖం విలువ తెలుస్తుంది. అలానే పెళ్లి జీవితం కూడా కేవలం మొదటి మూడు నెలలు పరస్పరం విడిచి ఉండలేనంతగా ప్రేమతో గడపడం కాదు, మూడు దశాబ్దాలైనా అదే అనుబంధం, అదే ఆప్యాయత కొనసాగించడం నిజమైన మ్యారేజ్ లైఫ్ అందం. ఈ సింపుల్ కాన్సెప్ట్‌ను అందంగా చూపిస్తూ తెరకెక్కించిన చిత్రమే సార్ మేడమ్. మరీ ఈ సినిమా ఎలా ఉందో రివ్యూ లో తెలుసుకుందాం. కథ ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) తన ఊరిలోనే పెద్ద పరోటా మాస్టర్. ఒకటి రెండు కాదు రకరకాల పరోటాలు ట్రై చేస్తూ హోటల్ నడుపుతుంటాడు. ఇక పక్క ఊరిలో రాణి (నిత్యా మీనన్) అనే అమ్మాయిని వీరయ్య కోసం చూస్తారు. తొలి చూపులోనే ఆ అమ్మాయి ఇక రాణి కాదు మహారాణి.. అలానే జీవితాంతం చూసుకుంటా అంటూ వీరయ్య వీర లెవల్లో అందరిముందు చెబుతాడు. అయితే వీరయ్య ఫ్యామిలీ ఈ పెళ్లి సెట్ అవ్వాలని చిన్నచిన్న అబద్ధాలు ఆడతారు. 10వ తరగతి ఫెయిల్ అయిన వీరయ్య డబుల్ లీతి చేశాడని, లీజ్‌కి తీసుకొని ఉంటున్న ఇల్లు సొంతిల్లని.. ఇలా కొన్ని అబద్ధాలు ఆడతారు. అయితే వీరయ్య పరోటా రుచికి పడిపోయిన నిత్య పెళ్లికి ఒకే చెప్పేస్తుంది. దీంతో పెళ్లికి ముందే వెరైటీ వెరైటీ పరోటాలు తెచ్చి కాబోయే పెళ్లానికి ఇస్తూ ఉంటాడు. ఇంతలో వీరయ్య కుటుంబం బ్యాక్ గ్రౌండ్ తెలిసి ఈ పెళ్లి క్యాన్సిల్ చేస్తుంది రాణి ఫ్యామిలీ. విశేషాలు కానీ అప్పటికే